ఉక్రేనియన్ జానపద గాథలు - 3

# తెలివైన కూతురు



ఉక్రేనియన్ జానపద గాథలు - 3

# తెలివైన కూతురు

అనువాదం : ఆర్వీయార్

మంచి పుస్తకం

Ukrainian Folk Tales

**ఉక్రేనియన్ జానపద గాథలు - 3**

**తెలివైన కూతురు**

అనువాదం : ఆర్వీయార్

బొమ్మలు : వి. గొర్‌దియ్‌చుక్

“రాదుగ” ప్రచురణాలయం ద్వారా 1988లో సోవియట్ యూనియన్‌లో ముద్రింపబడింది

ప్రచురణ : సెప్టెంబరు, 2011

ప్రతుల సంఖ్య : 3000

వెల : రూ. 27/-

ISBN : 978-93-80153-58-2

ప్రచురణ, ప్రతులకు :

**మంచి పుస్తకం**

12-13-439, వీధి నెం. 1

తార్నాక, సికింద్రాబాదు - 500 017

ఫోన్ : 94907 46614.

email : info@manchipustakam.in

website : www.manchipustakam.in

ముద్రణ :

చరిత ఇంప్రెషన్స్

1-9-1126/బి, అజామాబాద్,

హైదరాబాదు - 500 020.

ఫోన్ : 040 - 2767 8411

# కథా క్రమం

ముందు మాట

1. తెలివైన కూతురు ..... 05
2. న్యాయం అన్యాయం ..... 12
3. ముసలాయన కూతురూ ముసలామెకూతురూ ..... 19
4. ఓహ్ ..... 30

అద్భుత లోకం గురించీ, ఆ లోకంలోని వీరుల గురించీ చెప్పే కమనీయ జానపద గాథలు ఒక తరాన్నించీ ఇంకో తరానికి ఏనాటినుంచో అందుతూనే ఉన్నాయి. లోకుల యుక్తి, చమత్కారం, హాస్యం తొణికిసలాడే గాథలు ఇవి. చాలా కాలం అవి మౌఖికంగానే ఉండిపోయాయి. శ్రోతలకి వాటిని వినిపించేవారు. అందుకనే వాటికి గాథలని పేరు వచ్చింది.

ఉక్రేనియన్ జానపద గాథలు అపారంగా ఉన్నాయి. పాతకాలం నాటి వీరుల్నీ, సంఘటనల్నీ ఈ గాథల్లో అడుగు అడుగునా మనం చూస్తాం. సామాన్య ప్రజలలో ధైర్యం ఉన్న మనుషులూ, ఉల్లాసం కలిగించే సాహసకృత్యాలు, చలాకీగా ఉండే జంతువులూ, పక్షులు పాఠకులకి సంతోషం కలిగిస్తాయి.

ప్రకృతి గురించీ, పెంపుడు జంతువుల గురించీ, అడవి జంతువుల గురించీ, పక్షుల గురించీ ప్రాథమిక జ్ఞానాన్ని జానపద గాథలు పిల్లలకి అందిస్తాయి.



# తెలివైన కూతురు

పూర్వం ఒకప్పుడు ఇద్దరు అన్నదమ్ములు ఉండేవాళ్లు. అన్న సంపన్నుడు, తమ్ముడు బీదవాడు. తమ్ముడి దగ్గర తినడానికి కూడా లేదనీ, పిల్లలకివ్వడానికి పాలు కూడా లేవనీ బాధపడి అన్న ఒక ఆవుని ఇచ్చాడు.

"నా దగ్గర పని చేసి బాకీ తీర్చుకోవచ్చులే తమ్ముడూ," అని అన్న చెప్పాడు.

అన్నకి పని చేసి పెట్టి మొత్తం బాకీ అంతా బీద తమ్ముడు తీర్చేశాడు. ఇక ఆవుని వెనక్కి తీసేసుకుందామన్న ఆలోచనతో తమ్ముడిని ఆవుని ఇమ్మని అన్న అడిగాడు.

"కాని, అన్నయ్యా, నీకు ఎంత కాలం, ఎంత కష్టపడి పని చేశాను," అన్నాడు తమ్ముడు.

"దాన్ని పని అంటావా! ఏమీ చెయ్యలేదు. నా ఆవుని నాకు తిరిగి ఇచ్చెయ్యి. అంతే," అన్నాడు అన్న.

ఒట్టి పుణ్యానికి అంత కాలం బానిస చాకిరీ చేసి ఆవుని వదులుకోవడం తమ్ముడికి నచ్చలేదు. అందుకని అన్నదమ్ములు ఇద్దరూ ప్రభువు దగ్గరకి వెళ్లి తమకి న్యాయం చెప్పమని అడిగారు.

"నేను మిమ్మల్ని మూడు ప్రశ్నలు అడుగుతాను. జవాబు ఎవరు చెపుతారో వాళ్లకి ఆవు దక్కుతుంది," అన్నాడు.

"సరే అయితే అడగండి," అన్నారు వాళ్లు.

"వినండి. మొదటి ప్రశ్న: అన్నిటికంటే బాగా కడుపు నింపేది ఏది? రెండవది: మనిషికి మహా సంతోషకారకమైంది ఏది? మూడవది: అన్నిటికంటే వేగవంతమైంది ఏది? వెళ్లి వీటి గురించి ఆలోచించి రేపు పొద్దున వచ్చి జవాబులు చెప్పండి."

అన్నదమ్ములిద్దరూ వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లే దారిలో సంపన్నుడైన అన్న అనుకున్నాడు.

"ఏం పిచ్చి ప్రశ్నలు! మూడూ మూడే! వీటిని గురించి ఆలోచించడం కూడానా! కడుపుని నింపేది పంది మాంసం, మహా సంతోషకారకమైంది డబ్బు, మహా వేగవంతమైంది వేట కుక్క. ఇంకేముంది ఆవు నాదే!" అనుకున్నాడు.

కాని బీద తమ్ముడికి ఏం తట్టలేదు. తల వేలాడేసుకుని చాలా దిగాలు పడిపోయి ఇంటికి వెళ్లాడు.

అతనికి మరియ అనే కూతురు ఉంది. తండ్రి విచారంగా పాలిపోయి ఉండడం చూసి, ఏమి అలా ఉన్నారని అడిగింది.

"ప్రభువు మూడు ప్రశ్నలు అడిగాడు. వాటికి జవాబులు చెప్పాలి. ఈ జన్మకి నేను నెగ్గలేను," అన్నాడు.

"ఏమిటా ప్రశ్నలు నాన్నా?" అని అడిగింది.

"మొదటిది: అన్నిటికంటే బాగా కడుపు నింపేది ఏది? రెండవది: మనిషికి మహా సంతోషకారమైంది ఏది? మూడవది: అన్నిటికంటే వేగవంతమైంది ఏది?"

"ఓస్, ఇంతేనా! అన్నిటికంటే బాగా కడుపు నింపేది భూదేవి. ఏమంటే మనందరికీ తిండి పెట్టేది భూమాతే. మనసులోని ఊహ అన్నిటికంటే వేగవంతమైంది. ఎక్కడికైనా మనల్ని రెప్పపాటులో తీసుకు పోతుంది. నిద్ర అన్నిటికంటే మహా సంతోషకారకమైంది. ఏమంటే మనం ఎంతో అపురూపంగా చూసుకునే వాటిని కూడా నిద్ర కోసం వదిలేస్తాం."

"నిజమేనమ్మా! ప్రభువుకి ఈ జవాబులే చెపుతాను," అన్నాడు అతను.

ఆ మర్నాడు పొద్దుట అన్నదమ్ములిద్దరూ ప్రభువుని చూడడానికి వెళ్లారు. తను అడిగిన వాటికి జవాబులు దొరికాయా అని ప్రభువు అడిగాడు.

"ఆc!" అని వాళ్లు బదులిచ్చారు.

ముందు సమాధానం చెప్పేసి, ఆవును తీసేసుకోవాలని అన్న అనుకున్నాడు.

"కడుపు నింపేది పంది మాంసం. సంతోషకారకమైంది డబ్బు. మహా వేగంగా వెళ్లేది మీ వేట కుక్క."

"తప్పు, తప్పు, శుద్ధ తప్పు," అని ప్రభువు తమ్ముడికేసి తిరిగాడు.

"ఊఁ, నువ్వు చెప్పగలవేమో చూద్దాం," అన్నాడు.

"కడుపు నింపేది భూమాత. ఏమంటే మనిషికి జీవితాంతం తిండి పెట్టేది భూదేవే కదా."

"బాగా చెప్పావ్. మరి మహా వేగవంతమైంది ఏది?" అని ప్రభువు అడిగాడు.

"మనసులోని ఊహ. రెప్పపాటులో మనిషిని ఎక్కడికైనా తీసుకుపోతుంది."

"బాగుంది. మహా సంతోషకరమైంది ఏది?"

"నిద్ర. ఏమంటే నిద్ర కోసం మనిషి తను అపురూపంగా చూసుకునే ప్రతి దాన్నీ వదిలేస్తాడు."

"చాలా బాగుంది. ఆవు నీదే. కాని ఈ ప్రశ్నలకి జవాబు కనిపెట్టడానికి నీకు ఎవరు సాయం చేశారు?"

"మా అమ్మాయి మరియ."

ప్రభువుకి చర్రున కోపం వచ్చింది.

"నేను ఎంతో వివేకవంతుడిని. ఒక సామాన్యురాలైన అమ్మాయి నా అంత తెలివైంది అనే విషయాన్ని సహించడమే! ఫో, ఇంటికి వెళ్లు. మీ అమ్మాయికి ఉడకపెట్టిన ఈ పది గుడ్లనీ ఇయ్యి. వాటిని పొదిగించి పది కోడి పిల్లలు పెట్టించాలి. బాగా మేపి నా ఫలహారానికి మూడింటిని వేయించి తేవాలి. నేను నిద్రలేవగానే అవి తయారుగా ఉండాలి. ఈ పని చెయ్యకపోతే నీకు శిక్ష పడుతుంది," అన్నాడు.

తమ్ముడు చాలా విచారంగా ఇంటికి వెళ్లాడు. అతని కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి.

"ఏం నాన్నా, కళ్ళల్లో నీళ్లు?" అని కూతురు అడిగింది.

"ఏం చెయ్యనమ్మా! ప్రభువు ఉడకపెట్టిన పది గుడ్లు ఇచ్చాడు. తెల్లవారేలోపు వాటిని పొదిగించి పది కోడి పిల్లల్ని చేసి బాగా మేపి మూడింటిని ఆయన ఫలహారానికి వేయించి తీసుకుని వెళ్లాలి," అన్నాడు.

మరియ చిరునవ్వు నవ్వింది.

ఆమె తండ్రికి ఒక కడవ పాయసం ఇచ్చింది.

"నాన్నా, ఈ కడవని ప్రభువు దగ్గరకి తీసుకువెళ్లు, ఒక మడి దున్ని ఈ పాయసం అక్కడ నాటి ధాన్యం కోతకి రాగానే నూర్చి సిద్ధంగా ఉంచమను. కోడి పిల్లలు గుడ్లనుంచి బయటికి రాగానే వాటికి మేత కావాలి కదా," అంది.

తమ్ముడు కూతురు చెప్పినట్టే చేశాడు. పాయసం కడవని ప్రభువు దగ్గరకి తీసుకువెళ్లి కూతురు చెప్పిన మాటలని తు.చ. తప్పకుండా వల్లించాడు.

ప్రభువు పాయసంకేసి చూశాడు. మళ్లీ చూశాడు. తరవాత దాన్ని కుక్కలకి పారబోశాడు. అప్పుడు ఒక జనపకాడని తమ్ముడికి ఇచ్చాడు.

"దీన్ని తీసికెళ్లి నీ కూతురికి ఇవ్వు. దీన్ని నానబెట్టి, ఆరేసి, నార తీసి వంద మూరల బట్టని వడకమను. ఆ పని చెయ్యకపోతే నీ పని సరి," అన్నాడు.

అతను ఇంటికి బయలుదేరాడు. అతని కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఇంటికి వెళ్లగానే మరియ ఎదురైంది. ఎందుకు ఏడుస్తున్నాడో కారణం అడిగింది.

"ఏం చెయ్యమంటావు తల్లీ! ప్రభువు ఈ జనపకాడని ఇచ్చాడు. దీన్ని నానబెట్టి, ఆరేసి, నార తీసి వంద మూరల బట్టని వడకాలట."

ఆ అమ్మాయి అతను చెప్పే దాన్ని సావధానంగా విన్నది. ఒక బాకు తీసుకుని, అవతలికి వెళ్లి అతి సన్నటి రెమ్మని ఒక చెట్టునుంచి కోసి తెచ్చి తండ్రికి ఇచ్చింది.

"ఈ రెమ్మని తీసుకువెళ్లి ప్రభువుకి ఇవ్వు నాన్నా. దీంతో నారని చిక్కు తీసే దువ్వెననీ, నారని చుట్టే పంటెనీ తయారు చేసి ఇమ్మను. నేను నార వడుకుతాను," అంది.

తమ్ముడు రెమ్మని తీసుకుని ప్రభువు దగ్గరకి వెళ్లాడు. కూతురు చెప్పిన సంగతి ప్రభువుతో చెప్పాడు.

ప్రభువు రెమ్మని పరకాయించి చూశాడు. అప్పుడు దాన్ని అవతలికి విసిరేశాడు.

'ఈ అమ్మాయిని రోకరా కొట్టించడం కష్టం,' అనుకున్నాడు. ప్రభువు బాగా ఆలోచించి తమ్ముడికేసి తిరిగాడు.

"మీ అమ్మాయిని నా దగ్గరకి పంపించు. కాని జాగ్రత్త. ఆమె పరిగెత్తకూడదు, సవారీ రాకూడదు. ఒట్టిపాదంతో నడవకూడదు, చెప్పులు వేసుకోకూడదు. కానుకలు తేకూడదు, తేకుండానూ ఉండకూడదు. ఇలా చెయ్యకపోతే ఆ పిల్ల పని పడతా," అన్నాడు ప్రభువు.

తమ్ముడు ఇంటికి వెళ్లిపోయాడు. అతని కళ్లనుంచి నీళ్లు జలజలా రాలుతున్నాయి.

"ఏం చెయ్యగలం తల్లీ! చూడు ప్రభువు ఏం చెయ్యమని పూరమాయిస్తున్నాడో," అన్నాడు.

ప్రభువు చెయ్యమని చెప్పినదంతా కూతురుతో చెప్పాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=398**